క్లుప్తంగా

ఉద్యోగ భద్రత కల్పించాలి



ధర్పల్లి: గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రభుత్వం వెంటనే ఉద్యోగ భద్రత కల్పించాలని ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు రమేష్ డిమాండ్ చేశారు. మండల కేంద్రంలో ఆదివారం తెలంగాణ ప్రగతిశీల గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆయన కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ.. కార్మికులకు ఈఎస్‌ఐతో పాటు జీవిత బీమా సౌకర్యం కల్పించాలని పేర్కొన్నారు. పెండింగ్‌లో ఉన్న జీతాలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. కార్మికులు నారాయణ, భోజన్న, రమేష్, విలాస్, గంగారం, లక్ష్మీ, సులోచన తదితరులు పాల్గొన్నారు.

సర్పంచ్ నిర్ణయం అభినందనీయం



డిచ్‌పల్లి: గ్రామంలో ఆడపిల్ల పుడితే పాప పేరిట రూ.5వేలు డిపాజిట్ చేయాలని నిర్ణయం తీసుకున్న సుద్దపల్లి సర్పంచ్ పానుగంటి రూప–సతీష్‌రెడ్డి నిర్ణయం అభినందనీయమని, ఇతులకు ఆదర్శంగా నిలుస్తుందని ఎంపీపీ గద్దె భూమన్న ప్రశంసించారు. మండలంలోని సుద్దపల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం 5వ సంవత్సరం కొనసాగుతున్న సందర్భంగా ఆదివారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ఎంపీపీ ముఖ్యఅతిథిగా హాజరై, మాట్లాడారు. మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులను అందజేశారు. సఫాయి కార్మికుడు బక్క గంగారాం, వాటర్‌మెన్ మీనయ్యలకు పంచాయతీ తరఫున రూ.10వేల చొప్పున నగదు అందజేశారు. ఎంపీటీసీ ఎంబడి సంతోషం, ఉప సర్పంచ్ సుద్ద గంగారాం, సొసైటీ వైస్‌చైర్మన్ కుమ్మరి గంగారాం, వీడీసీ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, డ్వాక్రా మహిళలు తదితరులు పాల్గొన్నారు.

'డాడీస్ రోడ్‌యాప్' ప్రారంభం



ఆర్మూర్‌టౌన్: పట్టణంలోని పోలీస్‌స్టేషన్‌లో ఆదివారం సీఐ సురేష్‌బాబు 'డాడీస్ రోడ్‌యాప్'ను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వాహనదారులకు ఈ యాప్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. అనంతరం నిర్వాహకుడు రమేష్ మాట్లాడుతూ.. వాహనాలు పార్కింగ్ చేసి వెళ్లే సమయంలో కానీ, ఏదైనా ప్రమాదానికి గురైనప్పుడు, అత్యవసర సమయాల్లో రక్తం అవసరం ఉన్నప్పుడు ఈ యాప్ బాగా పనిచేస్తుందన్నారు.

నలంద హైస్కూల్‌లో 'కేసాట్' పరీక్ష



పెర్కిట్(ఆర్మూర్): మామిడిపల్లిలోని నలంద హైస్కూల్‌లో ఆదివారం విద్యార్థులకు హైదరాబాద్ ఈ అభ్యాస్ అకాడమీ ఆధ్వర్యంలో కలాం సైన్స్ ఆప్టిట్యూడ్ టెస్ట్ నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు గణిత శాస్త్రంతో పాటు సైన్స్, రీజనింగ్, ఇంగ్లీష్ విభాగాల్లో పరీక్ష నిర్వహించినట్లు నిర్వాహకులు నలంద ప్రసాద్, సాగర్ తెలిపారు.

స్వర్ణామృత ప్రాశనం పంపిణీ



నందిపేట్(ఆర్మూర్): మండల కేంద్రంలోని కేదారీశ్వర ఆశ్రమంలో ఆదివారం 15 సంవత్సరాలలోపు పిల్లలకు ఆశ్రమ వ్యవస్థాపకుడు మంగిరాములు మహారాజ్ స్వర్ణామృత ప్రాశనాన్ని పంపిణీ చేశారు. ఈ స్వర్ణామృతం చిన్న పిల్లల మెదడు ఎదుగుదలకు తోడ్పడుతుందన్నారు. అలాగే మతిమరుపు, బుద్ధిమాంద్యం, చదువుపై శ్రద్ధలేకపోవడం లాంటి సమస్యలను తొలగిస్తుందని, రోగనిరోధక శక్తిని పెంచుతుందని డాక్టర్ విజయభాస్కర్ తెలిపారు. ఆశ్రమ కమిటీ సభ్యులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

డీఎస్ మార్కెట్‌కు తాళం

- రోడ్డుపైనే కూరగాయల అమ్మకాలు
- ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం
- పట్టించుకోని మున్సిపల్ అధికారులు



తాళం వేసి ఉన్న డీఎస్ మార్కెట్

నిజామాబాద్‌నాగారం: ప్రజల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం పలు పట్టణాల్లో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ భవనాలు నిర్మిస్తోంది. కానీ నగరంలో అందుబాటులో ఉన్న మార్కెట్‌లను మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదు. నగరంలోని డీఎస్ మార్కెట్‌కు తాళం వేయడంతో వ్యాపారులు రోడ్డుపైనే కూరగాయల విక్రయాలు జరుపుతున్నారు. దీంతో నిత్యం ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది. అయినా అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు.



డీఎస్ మార్కెట్‌లో ఖాళీగా ఉన్న షెడ్లు

వీక్లీ మార్కెట్‌లో తిప్పలు..

నగరంలోని వీక్లీమార్కెట్‌లో రోడ్డు ఇరుకుగా ఉంటుంది. ఈక్రమంలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాదారులు ముందుకు వచ్చి మరీ సరుకులు పెట్టుకుంటున్నారు. వీరికి తోడు కూరగాయలు అమ్మేవారు, తోపుడు బండ్లు సైతం రోడ్డు మీదే విక్రయాలు జరుపుతున్నారు. దీంతో రోడ్డంతా మరింత ఇరుకుగా మారి, వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. ఈ రోడ్డుపై గల తిరుమల చౌరస్తాలో ట్రాఫిక్ బూత్ పెట్టడం వల్ల సమస్య మరింత జటిలం అవుతుంది. రోడ్డు మీద అమ్మకుండా చూడాల్సిన సంబంధిత అధికారులు డీఎస్ మార్కెట్‌కు తాళం ఎందుకు వేశారో తెలియడం లేదు. కొంతమంది వ్యాపారులు డీఎస్ మార్కెట్‌కు తాళం వేయడం వల్ల రోడ్డు మీద అమ్మకాలు జరుపుతున్నామని పేర్కొంటున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మార్కెట్‌కు తాళం తీసి, వినియోగంలోకి తీసుకురావాలని ప్రజలు కోరుతున్నారు.



తిరుమల చౌరస్తాలో వాహనాల రద్దీ

ఇబ్బందులు పడుతున్నాం..



రోడ్డు మీద కూరగాయలు అమ్మకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి. రోడ్డు మీద కూరగాయలు అమ్మడం వల్ల తరచుగా ట్రాఫిక్ సమస్య ఏర్పడుతుంది. రోడ్డు మీద వాహనాలు నడపాలన్నా, నడుచుకుంటు వెళ్లాలన్నా భయమేస్తుంది. సంబంధిత అధికారులు ఈ సమస్యకు పరిష్కారం చూపాలి.

–మహేష్, నగరవాసి

మూలమలుపు తొలగించేందుకు చర్యలు

ధర్పల్లి : మండల కేంద్రం నుంచి భీంగల్ వైపు వెళ్లే మార్గంలో కోళ్ల ఫారం వద్ద ఉన్న మూలమలుపు వద్ద రోడ్డు ప్రమాదాలు జరిగి వాహనదారులు మృతి చెందడంతో ప్రమాదాలను నివారించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. మూలమలుపు వద్ద ఐదు రోజుల క్రితం బైక్ అదుపుతప్పి ఇద్దరు మరణించడంతో సంఘటనా స్థలాన్ని నిజామాబాద్ సీపీ నాగరాజు పరిశీలించారు. ప్రమాదకర మూలమలుపును వెంటనే తొలగించాలని ఆర్‌అండ్‌బీ అధికారులను సీపీ ఆదేశించారు. సీపీ ఆదేశాల మేరకు ఆర్‌అండ్‌బీ అధికారులు మూలమలుపు వద్ద ఆదివారం సర్వే చేపట్టారు. ప్రమాదకరంగా మారిని మూలమలుపును తొలగించేందుకు యుద్ధ ప్రతిపాదికన చర్యలు చేపడుతున్నట్లు ఎస్సై వంశీకృష్ణ తెలిపారు.



మూలమలుపు వద్ద సర్వే చేస్తున్న అధికారులు

'పరేడ్ విద్యార్థులకు' సత్కారం



సిరికొండ: మండలానికి చెందిన పలువురు విద్యార్థులు ఇటీవల ఢిల్లీలో గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని నిర్వహించిన పరేడ్‌లో పాల్గొన్నారు. ఈసందర్భంగా పరేడ్‌లో పాల్గొన్న విద్యార్థులను ఆదివారం సత్యశోధక్ పాఠశాలలో సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

ఆలయాల్లో భక్తిశ్రద్ధలతో రథోత్సవాలు

సిరికొండ: మండలంలోని మైలారంలోగల లక్ష్మీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆదివారం స్వామి వార్ల ఉత్సవమూర్తులను రథంపై ఉంచి ఊరేగింపు నిర్వహించారు. భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.

సిరికొండ మండలంలోని రావుట్ల గ్రామంలో గల గాడిమాకుల రాజరాజేశ్వరస్వామి ఆలయం వద్ద ఆదివారం జాతర నిర్వహించారు. అలాగే స్వామివారికి, రథోత్సవం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని కొలిప్యాక్‌లో ఆనంద నందగిరి లక్ష్మీనర్సింహా స్వామి రథోత్సవాన్ని ఆదివారం వైభవంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ కుంచాల విమల, జెడ్పీటీసీ పాట్కురి తనుజారెడ్డి, పాల్గొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు.



మైలారంలో రథాన్ని ఊరేగిస్తున్న భక్తులు



రావుట్లలో రథోత్సవం నిర్వహిస్తున్న భక్తులు



కొలిప్యాక్‌లో రథోత్సవం



ఆలయం వద్ద ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్న భక్తులు

రామాలయంలో అన్నదానం

నిజామాబాద్‌నాగారం: నగరంలోని న్యాల్‌కల్‌రోడ్డులో గల కోదండ రామాలయంలో ఆదివారం రాజరాజేశ్వరి పౌర్ణమి అన్నదాన సేవా సంఘం ఆధ్వర్యంలో భక్తులకు అన్నదానం నిర్వహించారు.సంఘం అధ్యక్షుడు కొమ్ము సుధాకర్ గుప్తా, ప్రధాన కార్యదర్శి కొండ నాగేందర్ గుప్తా పాల్గొన్నారు.



ఘనంగా సుదర్శన మహాయజ్ఞం



నిజామాబాద్ సిటీ: నగరంలోని శివాజీనగర్ ఐటీఐ మైదానంలో ఆదివారం సుదర్శన నారసింహ మహాయజ్ఞం ఘనంగా జరిగింది. త్రిదండి శఠగోప రామానుజ జీయర్ శ్రీవిల్లి పుత్తూర్(తమిళనాడు) స్వామి యజ్ఞకార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం వేంకటేశ్వర కల్యాణం, లక్ష్మీనారసింహ కల్యాణం, సీతారామ కల్యాణం నిర్వహించారు. అనంతరం భక్తులకు మహా అన్నదానం ఏర్పాటుచేశారు.

ముగిసిన విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు



మోపాల్(నిజామాబాద్‌రూరల్): మండలంలోని కంజర్ గ్రామంలో ఆదివారం మహాలక్ష్మీ అమ్మవారి విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఆదివారంతో ముగిశాయి. గ్రామస్తులు పెద్దసంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానం ఏర్పాటుచేశారు. అలాగే మోపాల్‌లోని మహాలక్ష్మీ ఆలయంలో పౌర్ణమి పురస్కరించుకుని అన్నదానం ఏర్పాటుచేశారు. ఆలయ కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతికి సెలవు ప్రకటించాలి

నిజామాబాద్‌నాగారం: బంజారా ప్రజల ఆరాధ్యదైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఫిబ్రవరి 15న సెలవుదినంగా గుర్తించాలని సామాజిక రచయితల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాణోత్ ప్రేమ్‌లాల్ డిమాండ్ చేశారు. వినాయక్‌నగర్‌లోని సంఘం కార్యాలయంలో ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సేవలాల్ జయంతి రోజున సెలవు లేకపోవడంతో బంజారా ఉద్యోగులు, ఉపాధ్యాయులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నాయకులు వేముల శేఖర్, రాంబత్రి గంగాధర్ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సామాజిక రచయితల సంఘం ప్రతినిధులు

ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికే మా మద్దతు

నందిపేట్(ఆర్మూర్): ఆర్మూర్ ఎమ్మెల్యే జీవన్‌రెడ్డికి తమ పూర్తి మద్దతు ఉంటుందని మండలకేంద్రంలోని మున్నూర్‌కాపు కులస్థులు తీర్మానం చేశారు. నందిపేట్‌లో ఆదివారం వారు మాట్లాడుతూ.. మున్నూర్‌కాపు కులస్తులకు ఎమ్మెల్యే అండగా ఉన్నందున తామంతా ఆయనకు మద్దతు తెలుపుతున్నామన్నారు. సంఘ సభ్యులు పాల్గొన్నారు.

క్రీడల్లో గెలుపోటములు సహజం

బాల్కొండ: క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని డీసీసీబీ వైస్ చైర్మన్ రమేశ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో వీపీఆర్ కప్ క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. కార్యాక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తుందన్నారు. అనంతరం విజేతలకు కప్‌తో పాటు నగదు అందజేశారు. సర్పంచ్ బూస సునీత, బీఆర్ఎస్ నాయకులు బద్దం ప్రవీణ్‌రెడ్డి, ముస్కు భూమేశ్వర్, ఉప సర్పంచ్ వాహబ్, షాహిద్, అన్వర్ పాల్గొన్నారు.



విజేత జట్టుకు కప్ అందజేస్తున్న డీసీసీబీ వైస్ చైర్మన్, సర్పంచ్ తదితరులు

ముదిరాజ్‌లు ఐక్యంగా ఉండాలి



మాట్లాడుతున్న సంఘ మండలాధ్యక్షుడు గోపాల్

ఇందల్‌వాయి: ముదిరాజ్ కులస్తులు అందరు ఐక్యంగా ఉండి హక్కుల సాధనకు ఉద్యమించాలని సంఘం మండలాధ్యక్షుడు మొచ్చ గోపాల్ తెలిపారు. మండలంలోని గన్నారంలో ఆదివారం ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా గోపాల్ మాట్లాడుతూ.. సంఘ భవనం కోసం మండల కేంద్రంలో రెండు ఎకరాల భూమిని కేటాయించి నిధులను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ముదిరాజ్‌లను బీసీ–డీ నుంచి బీసీ–ఏకు మార్చాలని డిమాండ్ చేశారు. సమావేశంలో సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు ఎర్ర రాజేందర్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు సాయిలు, కార్యదర్శి రవి, కోశాధికారి గంగారం, శ్రీధర్, రఘు, గంగారం తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంత్ రవిదాస్ జయంతి





నగరంలో రవిదాస్ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న నాయకులు.. సిరికొండ మండల కేంద్రంలో..

నిజామాబాద్‌నాగారం: నగరంలోని మోచి సంక్షేమ సంఘ భవనంలో ఆదివారం సంఘ సభ్యులు మోచి కుల ఆరాధ్య దైవం సంత్ రవిదాస్ మహారాజ్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా వారు రవిదాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సంఘ ప్రతినిధులు నడిపి సాయిలు, ప్రధాన కార్యదర్శి రాచర్ల సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

సిరికొండ: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) ఆధ్వర్యంలో మానవ హక్కుల న్యాయవాది సంత్ సద్గురు రవిదాస్ జయంతి నిర్వహించారు. రవిదాస్ చిత్రపటానికి తపస్ సభ్యులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాచర్ల గంగాధర్, మోతీలాల్, దేవిసింగ్, గంగారం,జమున తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగడదాం



సమావేశంలో మాట్లాడుతున్న టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నగేష్‌రెడ్డి

డిచ్‌పల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలను ఎండగట్టాలని, వాటిని ప్రజల్లోకి తీసుకెళ్లి చైతన్యం చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కాటిపల్లి నగేష్‌రెడ్డి పార్టీ శ్రేణులకు సూచించారు. మండల కేంద్రంలోని కేఎస్ఆర్ గార్డెన్స్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రకు కొనసాగింపుగా టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం (6న) మేడారంలో జోడోయాత్రలు ప్రారంభిస్తారని తెలిపారు. రెండు నెలల పాటు ఈ పాదయాత్రలు కొనసాగుతున్నాయన్నారు. అలాగే నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ శ్రేణులు ఐకమత్యంగా జోడోయాత్రలను విజయవంతం చేయాలని అన్నారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వ హయాంలో మాత్రమే అభివృద్ధి జరిగిందన్నారు.నాయకులు పాలసాని శ్రీనివాస్,రవి,శ్యాంసన్,వాసుబాబు,ఎంపీటీసీ సీహెచ్ నర్సయ్య,గంగారెడ్డి,పెద్దోల్లశ్రీనివాస్ పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం..

జిల్లా లాన్ టెన్నిస్ సంఘం..



నిజామాబాద్‌నాగారం: నగరంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో ఆదివారం జిల్లా లాన్ టెన్నిస్ సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడిగా అద్మల ప్రవీణ్‌రెడ్డిని ఎన్నుకున్నారు.రాష్ట్ర కార్యదర్శి అశోక్ కుమార్ ఎన్నికపత్రాన్ని ప్రవీణ్‌రెడ్డికి అందజేశారు. మిగతా కార్యవర్గాన్ని వారం రోజుల్లో ఎన్నుకుంటామన్నారు.

న్యూ చైతన్య వెల్ఫేర్ సొసైటీ..

నిజామాబాద్ సిటీ: నగరంలోని టెలికం కాలనీ(ఆర్యనగర్) న్యూ చైతన్య వెల్ఫేర్ సొసైటీ సభ్యులు ఆదివారం ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా వారు సొసైటీ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా న్యాతికాల గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా బాల్‌రాజ్, కోశాధికారిగా దినేష్‌కుమార్ ఎన్నికయ్యారు.

సమాచారం..

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

డిచ్‌పల్లి : డిచ్‌పల్లి డివిజన్ పరిధిలో సోమవారం ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు డిచ్‌పల్లి ఏఈ సాయిలు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. మిట్టాపల్లి గ్రామం నుంచి రాంపూర్ లోని 33/11 కేవీ టవర్‌కు కొత్తగా లైన్ వేస్తున్నందున విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు. డిచ్‌పల్లి డివిజన్ పరిధిలోని రాంపూర్, దమ్మన్నపేట్, మైలారం, రామడుగు, ఎల్లారెడ్డిపల్లి, అన్సాన్‌పల్లి, గౌరారం, కొరట్‌పల్లి, చింతలూర్ సబ్ స్టేషన్ల పరిధిలోని గ్రామాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,650	వెండి (కిలో)	71,100
22 క్యారెట్స్	54,066		– నిజామాబాద్ బిజినెస్

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	6	10	క్యాప్సికం	30	50
బెండకాయ	60	80	గాజరుగడ్డ	25	40
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	30	50	దోసకాయ	30	50
బీర్నిసుకాయ	30	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	35	50	గోబిపువ్వు	20	40
పాలకూర	10	20	బీట్‌రూట్	20	40
మెంతికూర	25	40	గోరు చిక్కుడు	35	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	35	60
పుదీనా	40	60			– ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్సెడ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏపియన్)

స్క్రీన్–1– రైటర్ పద్మభూష,10.40 పఠాన్ (హిందీ)– 1.25,4.20,7.20,10.15
స్క్రీన్–2– మైఖేల్ –10.35
బుట్టబొమ్మ–1.45,7.45
రైటర్ పద్మభూషణ్– 4.45,10.25
స్క్రీన్–3– మైఖేల్– 1.35,7.35,10.30
వాల్తేరు వీరయ్య–4.35

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్–1 –పఠాన్ – (హిందీ),12.45 3.30,6.15,10.00
స్క్రీన్–2 రైటర్ పద్మభూష,10.05
వాల్తేరు వీరయ్య,12.45,7.20
పఠాన్–(హిందీ),4.05 10.40
స్క్రీన్–3–వాల్తేరు వీరయ్య–10.15
మైఖేల్–1.35
రెబల్స్ ఆఫ్ తుపాకుల గూడెం –4.50
బుట్టబొమ్మ–7.50
రైటర్ పద్మభూషణ్–10.30
స్క్రీన్–4– బుట్టబొమ్మ–11.05,1.45
ప్రేమదేశం–4.25
రైటప్ పద్మభూషణ్–7.40
మైఖేల్–10.20

దేవి	వీరసింహారెడ్డి
నటరాజ్	పఠాన్(హిందీ)
లలితామహల్	వాల్తేరు వీరయ్య
శ్రీదేవి	సువర్ణ సుందరి
విజయ్	మైఖేల్